క్లుప్తంగా

ఎస్సైని కలిసిన గ్రామస్తులు



ఎస్సైని సన్మానిస్తున్న గ్రామస్తులు

లక్ష్మణచాంద: మండలంలోని చామన్‌పెల్లి గ్రామస్తులు బుధవారం నూతన ఎస్సై మాలిక్ రెహమాన్‌ను పోలీస్‌స్టేషన్‌లో సన్మానించారు. సుదర్శన్, గంగారెడ్డి, రాజేందర్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, మధు తదితరులున్నారు.

బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక



నూతన కార్యవర్గంతో నాయకులు

ఖానాపూర్: మండలంలోని ఎక్బాల్‌పూర్ గ్రామంలో బీజేపీ 216 బూత్ కమిటీని ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు పుప్పాల ఉపేందర్ తెలిపారు. కమిటీ బూత్ అధ్యక్షుడిగా బోయ రమేశ్, కార్యదర్శిగా బంక సన్ని, కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. సమావేశంలో నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

గ్రాడ్యుయేషన్ డే



ఉపాధ్యాయులతో విద్యార్థులు

సోన్: మండలంలోని కడ్తాల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఐదో తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించినట్లు ఇన్‌చార్జి హెచ్‌ఎం రమేశ్‌బాబు తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా ఎంఈఓ పరమేశ్వర్ హాజరై విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు మంగమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



సీట్లు సాధించిన విద్యార్థులు

ఖానాపూర్: మండలంలోని బాదనకుర్తి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సీట్లు సాధించారని హెచ్‌ఎం సుజాత తెలిపారు. 10 మంది నాలుగో తరగతి విద్యార్థులు పరీక్ష రాయగా 8 మంది శాన్వి, నేహ, రాఘవ్, వైష్ణవి, అంకిత, ఆద్య, అభిరామ్, పర్తు తేజ సీట్లు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

దొంగలను పట్టుకుంటాం

లోకేశ్వరం: త్వరలో దొంగలను పట్టుకుని సొమ్మును రికవరీ చేస్తామని ముధోల్ సీఐ మల్లేశ్ అన్నారు. మండలంలోని గడ్‌చాంద గ్రామంలో లక్ష్మణ్‌కు చెందిన ఇంట్లో చోరీ జరిగిన విషయం తెలిసిందే. బుధవారం సీఐ ఇంటిని పరిశీలించారు. ఈసందర్భంగా పలు వివరాలు నమోదు చేసుకున్నారు. ఆయన వెంట పోలీసులు ఉన్నారు.

పశుపోషకులు జాగ్రత్తలు తీసుకోవాలి



గేదెకు టీకా వేస్తున్న జిల్లా పశువైద్యాధికారి బలిగ్ అహ్మద్

మామడ: పశువులకు వచ్చే వ్యాధుల పట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి బలిగ్ అహ్మద్ అన్నారు. బుధవారం మామడ మండల కేంద్రంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పశువైద్యాధికారులు పాడి రైతులకు వివరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు షాహిరియార్, రాథోడ్ సంతోష్, పలువురు సిబ్బంది జయంత్ దేశ్‌పాండే ఉన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు..

నర్సాపూర్ (జి): మండలంలోని రాంపూర్ పంచాయతీ పరిధిలోని నసీరాబాద్ గ్రామంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పశువైద్యాధికారి షేక్ ముక్తార్ మాట్లాడుతూ వచ్చే నెల 16 వరకు గ్రామాల్లో పశువులకు టీకాలు వేస్తామని.. సద్వినియోగం చేసుకోవాలని పోషకులకు సూచించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రాజేశ్వర్, సందీప్, పవన్ పాల్గొన్నారు.

రోజంతా వెలుగులే..

- వీధిదీపాలకు కరువైన ఆన్ ఆఫ్
- లోఓల్టేజీ సమస్యతో అంతరాయం
- పంచాయతీలో పేరుకుపోతున్న విద్యుత్ బిల్లులు
- కరెంట్ వృథా అరికట్టాలని ప్రజల వేడుకోలు



బెంబరలో మధ్యాహ్నం వెలుగుతున్న విద్యుత్ బల్బు



బెంబరలో..



హిప్పెల్లిచౌక్‌లో వెలుగుతున్న విద్యుత్ బల్బులు



సంగన్‌గాం గ్రామంలో వెలుగుతున్న బల్బు

తానూరు: మండలంలోని పలు గ్రామాల్లో వీధిస్తంభాలకు ఉన్న విద్యుత్ బల్బులు రోజంతా వెలుగుతూనే ఉంటున్నాయి. దీంతో లోఓల్టేజీ సమస్య తలెత్తి విద్యుత్ సరఫరాలో తరచుగా అంతరాయం ఏర్పడుతుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఆన్ ఆఫ్ పరికరాలు లేకపోవడంతో రాత్రితోపాటు పగలు కూడా విద్యుత్ బల్బులు వెలుగుతున్నాయి. దీంతో ఆయా పంచాయతీల్లో బిల్లులు పేరుకుపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కరెంట్ వృథాను అరికట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.

నిరంతరంగా వెలుగులు...

తానూరు మండలంలో మొత్తం 31 గ్రామపంచాయతీలు ఉండగా వాటి పరిధిలో 6 అనుబంధ గ్రామాలున్నాయి. కొన్ని గ్రామాల్లో అంతర్గతంగా బజార్‌లైన్ వీధిదీపాలకు ఆన్ ఆఫ్ పరికరాలు ఏర్పాటు చేయకపోవడంతో నిరంతరం వెలుగుతున్నాయి. దీంతో లోఓల్టేజీ సమస్య ఏర్పడుతుంది. వీధిదీపాలకు ఆన్ ఆఫ్ పరికరాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. తానూరు మండలంలోని బోరిగాం, బెంబర, సింగన్‌గాం, తొండాలా, హిప్పెల్లితండా, ఎల్వి, ఖర్బలా, దౌలతాబాద్ గ్రామాల్లో ఉన్న అంతర్గత విద్యుత్ లైన్‌కు ఏర్పాటు చేసిన బల్బులకు ఆన్ ఆఫ్ పరికరాలు ఏర్పాటు చేయలేదు. దీంతో విద్యుత్ దీపాలు పట్టపగలు కూడా వెలుగుతున్నాయి.

భారీగా బిల్లులు..

మండలంలో సగానికి పైగా గ్రామాల్లో బజార్‌లైన్ వీధిస్తంభాలకు ఆన్ ఆఫ్ పరికరాలు బిగించకపోవడంతో రోజంతా వెలిగే ఉంటున్నాయి. దీంతో గ్రామపంచాయతీలకు విద్యుత్ బిల్లులు రూ.వేలల్లో వస్తున్నాయి. ప్రతి నెలా పంచాయతీ అధికారులు కొన్ని బిల్లులు చెల్లించినా మరికొన్ని పెండింగ్‌లోనే ఉంటున్నాయి.

సమస్య పరిష్కరిస్తాం

కొన్ని గ్రామాల్లో వీధిదీపాలకు ఆన్ ఆఫ్ పరికరాలు లేకపోవడంతో బిల్బులు రోజతంతా వెలిగే ఉంటున్నాయి. సంబంధితశాఖ అధికారులతో మాట్లాడి గ్రామాల్లో స్తంభాలకు ఆన్ ఆఫ్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించేలా చూస్తాం.

– నసీరొద్దీన్, ఎంపీడీవో

యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం



శిబిరంలో పాల్గొన్న మహిళలు, తదితరులు

భైంసాటౌన్: యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారవచ్చని పతంజలి యోగ పీఠం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మహిళా ప్రభారి మంజూష దీదీ అన్నారు. బుధవారం పట్టణంలోని మున్నా లడ్డా క్రికెట్ ప్లే గ్రౌండ్ మైదానంలో యోగా శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా సాధన, ప్రాధాన్యత గురించి వివరించారు. మూడు రోజులపాటు సాగే శిబిరం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యోగా సాధకులు, మహిళలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలు జరగకుండా చూడాలి



మంటలు ఆర్పే విధానం చూపుతున్న సిబ్బంది

ఖానాపూర్: వేసవిలో అగ్నిప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని ఖానాపూర్ ఇన్‌చార్జి ఫైర్ అధికారి జావెద్ అలీ అన్నారు. బుధవారం పట్టణంలోని కుమురంభీం చౌరస్తాలో ఉన్న డబుల్ బెడ్‌రూం కాలనీలో అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్యాస్ సిలిండర్‌లో మంటలు వచ్చినప్పుడు ఆర్పే విధానం వివరించారు. భవనాల్లో అగ్నిప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ చేసి చూపించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ ఖదీర్‌ఖాన్, డ్రైవర్లు మహేందర్, హుస్సేన్, ఫైర్‌మెన్‌లు వెంకటేశ్, శ్రీకాంత్, సాయిచరణ్, నరేశ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

నీళ్లు తోడి.. మొక్కలకు పోసి



కెనాల్ నుంచి బకెట్లతో నీళ్లు తీసుకొస్తున్న ఉపాధి కూలీలు



నర్సరీలోని మొక్కలకు నీరు పోస్తున్న కూలీలు

పెంబి: మండలంలోని మందపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద ఏర్పాటు చేసిన నర్సరీలోని మొక్కలకు ఉపాధి కూలీలు బకెట్లతో నీళ్ల పోసి కాపాడుతున్నారు. మూడు రోజుల కిందట బోరు మోటారు చెడిపోయింది. దీంతో బుధవారం అధికారుల ఆదేశాల మేరకు నర్సరీలోని మొక్కలు ఎండిపోకుండా ఉపాధి కూలీలతో పక్కనే ఉన్న కెనాల్ నీటిని బకెట్లతో తెచ్చి మొక్కలకు పోశారు.

యువకుడి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది

నర్సాపూర్(జి): మండల కేంద్రానికి చెందిన గడ్డం సతీశ్ అనే యువకుడు కుటుంబ కలహాలతో బుధవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబసభ్యులు, స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న 108 వాహన సిబ్బంది ఈఎంటీ భోజన్న యువకుడికి ప్రథమ చికిత్స అందించి ప్రాణాలు కాపాడారు. అనంతరం నిర్మల్ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. విలువైన ప్రాణాలు కాపాడిన పైలట్ మహేశ్, ఈఎంటీ భోజన్నను కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందించారు.

నేటి నుంచి భూభారతి అవగాహన సదస్సులు

తానూరు: మండలంలోని ఆయా గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి 28వ తేదీ వరకు భూభారతి చట్టంపై అవగాహన గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ లింగంమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఎల్వత్, వాడవన, దాగాం, హంగిర్గా గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొని సందేహాలు నివృత్తి చేసుకోవాలని కోరారు.

ఆలయాల అభివృద్ధికి కృషి



బోరిగాంలో పనులు పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే

తానూరు: ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావ్ పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని బోరిగాం గుట్ట మహాదేవుడి ఆలయ ప్రాంగణంలో రూ.50 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు, ప్రహరీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆయన వెంట నాయకులు శంకర్ చంద్రే, చంద్రకాంత్ యాదవ్, ముత్యంరెడ్డి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

పరామర్శ..

ముధోల్: మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ అఫ్రోజ్‌ఖాన్ తండ్రి సనావుల్లాఖాన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భోస్లే నారాయణ్‌రావుపటేల్ పరామర్శించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే, ముత్యంరెడ్డి, తానూర్, మండలాల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, పుండలిక్, తానూరు మాజీ ఎంపీపీ చంద్రకాంత్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, దుద్దు ప్రసాద్, నజీం, అజీజ్, గోవింద్, రామ్ చందర్‌రెడ్డి తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కడెం: మండలంలోని ధర్మాజీపేట్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం .. ఖానాపూర్‌కు చెందిన సాయికిరణ్, సాయి అనే ఇద్దరు వ్యక్తులు బైక్‌పై కడెం వైపు నుంచి ఖానాపూర్ వెళ్తుండగా ధర్మాజీపేట్ వద్ద అదుపుతప్పి కిందపడ్డారు. ఈప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో 108 ఈఎంటీ మురళి, పైలట్ విజయ్ వచ్చి క్షతగాత్రులను ఖానాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఈరోజు

వినియోగదారుల సేవా శిబిరం

ఖానాపూర్: పట్టణంలోని బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయంలో ఈనెల 17న నిర్వహించే వినియోగదారుల సేవా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఈ శర్మన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో వినియోగదారులు బీఎస్ఎన్ఎల్ సేవలపై సలహాలు, సూచనలు ఇవ్వడంతోపాటు ఫిర్యాదులు ఉంటే అందజేయాలని కోరారు.

కార్యకర్తల సమావేశం

తానూరు: మండల కేంద్రంలోని ఎంఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఉదయ 10 గంటలకు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీజేపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మణ్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి రాజేశ్‌బాబు, పలువురు నాయకులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల కార్యకర్తలు సకాలంలో రావాలని కోరారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన



భూపోషణ్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ముధోల్: మండలకేంద్రంలోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో బుధవారం భూపోషణ్ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ప్రాంత సహ గ్రామ వికాస్ ప్రముఖ్ ప్రతాప్, జిల్లా గ్రామ వికాస్ అధికారి నాగమణి లింగన్న హాజరైనట్లు ప్రిన్సిపాల్ సాయినాథ్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం, భూసంరక్షణ గోసంరక్షణ గురించి వివరించారు. ప్రిన్సిపాల్ సాయినాథ్, పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

ముధోల్‌లో రైతుసదస్సు



మాట్లాడుతున్న శాస్త్రవేత్త

ముధోల్: మండలకేంద్రంలోని వ్యవసాయ పరిశోధన స్థానం, ఏరువాక కేంద్రం ముధోల్‌లో బుధవారం రైతుసదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా శాస్త్రవేత్తలు డాక్టర్ ఈ.నర్సయ్య, డాక్టర్ డి.కార్తీక్, డాక్టర్ కె.విజయ్‌కుమార్, ఆదర్శ రైతు సుదర్శన్, జగిత్యాల జిల్లాలోని వ్యవసాయ కళాశాల డాక్టర్లు సౌజన్య, ప్రతిజ్ఞ పాల్గొన్నారు. విద్యార్థులు పలు ప్రదర్శనలు నిర్వహించారు. అతిథులు మాట్లాడుతూ మొక్కొజొన్నలో జంటసాళ్ల పద్ధతి, అధిక సాంద్రత పత్తి పద్ధతి, వరిలో డ్రమ్ సీడర్, సోయాచిక్కుడు తదితర పంటల్లో సందేహాలను నివృత్తి చేశారు. శిశుమందిర్ పాఠశాల ప్రిన్సిపాల్ సారథిరాజు తదితరులున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- డీఈవో రామారావు



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రామారావు

నిర్మల్‌రూరల్: సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని డీఈవో రామారావు ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈసందర్భంగా వంట సిబ్బందికి సూచనలు చేశారు. భవనంలో చేపట్టాల్సిన మరమ్మతుల విషయమై డీఈఓ కార్యాలయంలోని ప్రణాళిక విభాగంలో సంప్రదించాలని హెచ్‌ఎంకు సూచించారు. వార్షిక పరీక్షల తీరును పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. తరగతుల వారీగా గ్రూపులు ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేయాలని పేర్కొన్నారు. తరగతి గదిలో విద్యార్థుల ప్రగతిని ప్రదర్శించాలని, ప్రతి తరగతి ఉపాధ్యాయుడు విద్యార్థి ఇంటికి వెళ్లి విద్యాసామర్థ్యాల గురించి తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. గ్రాంట్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈనెల 23న తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతి పత్రాలను అందజేయాలని సూచించారు. ఇందులో జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త ప్రవీణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలు సుహాసిని, ఉపాధ్యాయులు భూమేశ్, సాయన్న, సంగీత పాల్గొన్నారు.

నీరందక ఎండుతున్న పొలాలు



నీరు లేక వెలవెలబోతున్న కొత్త చెరువు

- అడుగంటిన మందపల్లిలోని కొత్తచెరువు
- బోరుమంటున్న కర్షకులు
- నీటిని అందించాలని వేడుకోలు

పెంబి: మండలంలోని మందపల్లి గ్రామంలో కొత్తచెరువులో నీరు అడుగంటడంతో సదరు చెరువు కింద సుమారు 50 ఎకరాల్లో సాగు చేసిన వరి పొలాలు ఎండుతున్నాయి. ఎస్సారెస్పీ నుంచి సరస్వతి కెనాల్ ద్వారా డీ–28 డిస్ట్రిబ్యూటరీ కాల్వ నుంచి పెంబి మండలంలోని మందపల్లి గ్రామ పరిధిలోని కొత్త చెరువులోకి సాగునీరు చేరేది. కానీ ప్రస్తుతం చెరువులో నీరు అడుగంటడంతో సుమారు 50 ఎకరాల్లో వరిపొలాలు ఎండుతున్నాయి. ప్రస్తుతం పైరు కంకి దశకు చేరిందని.. మరో రెండు తడులు అందిస్తే పంట చేతికి వచ్చేదని రైతులు పేర్కొంటున్నారు.

అధికారులు స్పందించాలి..

ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ఎస్సారెస్పీ నీటిని పెంబి కెనాల్ ద్వారా కొత్తచెరువు నింపి తద్వారా పంటలకు సాగునీరు అందించాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.



ఎండిపోయిన వరి పొలం

'చలో వరంగల్'కు తరలిరావాలి



కుంటాలలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



బాసరలో మాట్లాడుతున్న నాయకులు

కుంటాల: తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ పేర్కొన్నారు. ఈనెల 27న వరంగల్‌లో తలపెట్టిన బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం కుంటాలలో ఆవిష్కరించారు. సభకు కార్యకర్తలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి పెంటవార్ దశరథ్, బొంతల పోశెట్టి, రజనీకాంత్, వంశీ, శ్రీనివాస్‌రావు, డాక్టర్ శ్రీనివాస్, పోశెట్టి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

బాసర: ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోర్వ శ్యామ్ అన్నారు. బుధవారం బాసరలో చలో వరంగల్ కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ముధోల్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గంగారావు, నర్సింగరావు, దిగంబర్, లక్ష్మారెడ్డి, గంగాధర్, నాగనాథ్, బాబూమియాలు న్నారు.